RNI NO: TELTEL2023/46567

# అక్షర వేదం

తెలుగు దినపత్రిక

ప్రతి అక్షరం ప్రజల పక్షం

AKSHARA VEDAM TELUGU DAILY

Published at Karimnagar circulated in : Telangana | సంచిక : 2 | సంపుటి : 04 | ఆదివారం 30-11-2025 | పేజీలు -8 | వెల: రూ. 05.00


**విలేకరులు కావలెను**

తెలంగాణ ప్రాంతం అన్ని జిల్లాల నుండి స్టాప్ రిపోర్టర్లు, జిల్లా ఇన్చార్జులు, మండల రిపోర్టర్లు అర్జెంటుగా కావలెను అనుభవం ఉన్నా లేకున్నా తీసుకోబడును

చీఫ్ ఎడిటర్ -పందిళ్ల రవీందర్ (9030653934)

ఎడిటర్ -పొన్నం ప్రసాద్ గౌడ్

9666992524



## రేపటి నుంచి పార్లమెంట్

- పది బిల్లుల ఆమోదానికి జాబితా
- పౌర అణు ఇంధన రంగంలో ప్రయివేటు రంగాన్ని ఆహ్వానించే బిల్లు
- చండీగఢ్ అధికార పరిధి బిల్లుపై ఏకమైన పంజాబ్ రాజకీయ పార్టీలు
- వెనక్కి తగ్గిన కేంద్ర ప్రభుత్వం
- నేడు అఖిలపక్ష సమావేశం

న్యూఢిల్లీ :- :- నవంబర్ 29 అక్షర వేదం

పార్లమెంటు శీతాకాల సమావేశాలు రేపటి (సోమవారం) నుంచి ప్రారంభం కానున్నాయి. డిసెంబర్ 19 వరకు జరిగే ఈ సమావేశాల్లో పది బిల్లులను ఆమోదించుకునేందుకు కేంద్ర ప్రభుత్వం జాబితా చేసింది. మొత్తం 19 రోజులు సాగే ఈ సమావేశాల్లో 15 రోజులు ఉభయసభలు భేటీ కానున్నాయి. సమావేశాలకు ముందు సంప్రదాయంగా నిర్వహించే అఖిలపక్ష సమావేశాన్ని ఆదివారం ఉదయం 11 గంటలకు నిర్వహించనున్నారు. కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షతన ఈ సమావేశం జరుగనుంది. పార్లమెంటు సమావేశాలు సజావుగా జరిగేలా

-మిగతా 2 లో



## అధిష్టాన నిర్ణయమే శిరోధార్యం

- ఇక గందరగోళం ఉండదు
- అల్పాహార విందు అనంతరం కర్నాటక సీఎం సిద్ధరామయ్య, డిప్యూటీ సీఎం డీకే శివకుమార్

బెంగళూరు :

కర్నాటకలో ముఖ్యమంత్రి పదవిపై కాంగ్రెస్ రాష్ట్ర అధినాయకత్వంలో కొంతకాలంగా గందరగోళ పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో శనివారం నాడు కీలక పరిణామం చోటుచేసుకున్నది. కాంగ్రెస్ అధిష్టానం నుంచి కేసీ వేణుగోపాల్ సూచన మేరకు ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్ శనివారం ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఇరువురు నేతలు కలిసి అల్పాహారం స్వీకరించారు. సిద్ధరామయ్య నివాసంలో జరిగిన ఈ అల్పాహార భేటీతో తమ మధ్య సంబంధాలు బాగానే ఉన్నాయనే విషయాన్ని స్పష్టం చేశారు. అనంతరం ఇరువురు కలిసి మీడియాతో మాట్లాడారు. అధిష్టానం తీసుకునే నిర్ణయానికి తాము కట్టుబడి ఉంటామని స్పష్టం చేశారు. అప్పటి వరకు ఈ విషయంలో ఎలాంటి గందరగోళానికి తావుండదని, ఇక ముందులాగే రాబోయే రోజుల్లోనూ కలిసికట్టుగా పనిచేస్తామని తెలిపారు.

-మిగతా 2 లో

## మూడు తరాలను ముంచిన కాంగ్రెస్

### ఆనాడు పీసీసీ చీఫ్ ఎక్కడున్నారు?

- తెలంగాణకు శాశ్వత శత్రువు ఆ పార్టీయే
- ఢిల్లీ తోలుబొమ్మలు, గుజరాత్ కీలుబొమ్మలతో ప్రమాదం
- తెలంగాణను కాపాడేది గులాబీ జెండా, కేసీఆర్ గళమే
- దీక్షా దివస్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

హైదరాబాద్ : :- నవంబర్ 29 అక్షర వేదం

తమ పార్టీ అధినేత కేసీఆర్ 2009లో చేసిన దీక్ష గురించి అడ్డగోలుగా మాట్లాడుతున్న పీసీసీ అధ్యక్షులు మహేశ్ కుమార్ గౌడ్ ఆనాడు ఆ ఉద్యమంలో ఎక్కడున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నించారు. మూడు తరాలను ముంచిన కాంగ్రెస్ పార్టీయే తెలంగాణకు శాశ్వత శతృవు అని ఆయన విమర్శించారు. శనివారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో నిర్వహించిన దీక్షా దివస్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ తల్లి విగ్రహం, ప్రొఫెసర్ జయశంకర్, అమరవీరుల స్థూపానికి నివాళులు అర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆయన

-మిగతా 2 లో





## 9న డ్రోన్‌షో


- మూడు వేల డ్రోన్లతో 'తెలంగాణ ఈజ్ రైజింగ్, కమ్ జాయిన్ ద రైజ్' ఆవిష్కరణ
- తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ ముగింపు సందర్భంగా గిన్నిస్ వరల్డ్ రికార్డుకు ప్రయత్నం

హైదరాబాద్ :-:- నవంబర్ 29 అక్షర వేదం


భారత్ ఫ్యూచర్ సిటీలో డిసెంబర్ 9న జరగబోయే తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మి ట్ ముగింపు సందర్భంగా గిన్నిస్ వరల్డ్ రికార్డు నెలకొల్పేలా డ్రోన్ షో నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సన్నాహాలు చేస్తున్నది. ఒకేసారి మూడు వేల డ్రోన్లతో ఆకాశంలో 'తెలంగాణ ఈస్ రైజింగ్, కమ్. జాయిన్ ద రైజ్' అనే అక్షరాల సమాహారం ఆవిష్క రించేలా డ్రోన్ షో నిర్వహించనున్నారు. ఇప్పటి వరకు డ్రోన్లతో ఆకాశంలో అత్యంత పొడవైన వాక్యాన్ని ప్రదర్శించిన

-మిగతా 2 లో

## వచ్చే మూడ్రోజులు తేలికపాటి వర్షాలు



2 లో



## కారుణ్య నియామక దరఖాస్తు గడువు ఏడాదే.

- ఆ తర్వాత చేస్తే చెల్లదు: హైకోర్టు

హైదరాబాద్

కారుణ్య నియామకాలకు ఏడాదిలోగా దరఖాస్తు చేసుకుంటే ఉద్యోగ నియామకానికి అర్హత ఉంటుందని హైకోర్టు స్పష్టం చేసింది. రాష్ట్ర ప్రభుత్వం జారీచేసిన జీవో 887 ప్రకారం ఏడాదిలోగానే దరఖాస్తు చేసుకోవాలని తెలిపింది. ఏడాది తర్వాత దరఖాస్తు చేసుకుంటే కారుణ్య నియామకానికి ఆదేశాలు ఇవ్వబోమని తీర్పు చెప్పింది. రాష్ట్ర ఉద్యాన వర్సిటీలో పనిచేస్తున్న తన భర్త 2011 ఏప్రిల్ 2న మరణించడంతో కారుణ్య నియామకం కింద తనకు ఉద్యోగం ఇవ్వాలని మహబూబాబాద్‌కు చెందిన కే భాగ్యలక్ష్మి 2013 మార్చిలో దరఖాస్తు చేసుకున్నారు.జీవో నిబంధనలకు వ్యతిరేకంగా ఏడాది తర్వాత చేసుకున్న ఆ దరఖాస్తును విశ్వవిద్యాలయం తిరసరించింది. దీనిపై భాగ్యలక్ష్మి హైకోర్టును ఆశ్రయించడంతో కారుణ్య నియామకం కింద ఆమెకు ఉద్యోగం ఇవ్వాలని 2025లో సింగిల్ జడ్జి తీర్పు చెప్పారు. ఈ తీర్పును సవాలు చేస్తూ వర్సిటీ దాఖలు చేసిన అప్పీలుపై హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి

-మిగతా 2 లో

## ఏపీలో 3 ప్రాంతీయ జోన్లు

- రాష్ట్రాభివృద్ధే లక్ష్యం : సిఎం చంద్రబాబు
- టిడిపి కార్యాలయంలో ప్రజల నుంచి వినతుల స్వీకరణ

అమరావతి :-

రాష్ట్రంలో మూడు ప్రాంతాల అభివృద్ధే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోందని టిడిపి అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెల్లడించారు. టిడిపి కార్యాలయం ఎన్‌టిఆర్ భవన్‌లో శనివారం ఆయన ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సమయంలో తనను కలిసిన మీడియా ప్రతినిధులతో చంద్రబాబు కొంతసేపు మాట్లాడారు. అభివృద్ధి ఏ ఒక్క ప్రాంతానికే పరిమితం కాకుండా అన్ని ప్రాంతాల సమగ్రాభివృద్ధికి కృషి చేస్తున్నామని చెప్పారు. అందుకనుగుణంగా రాష్ట్రంలో మూడు ప్రాంతీయ జోన్లు ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. రాజధాని అమరావతి పరిధిలో ఉన్న సమస్యలను దశలవారీ పరిష్కరిస్తామని చెప్పారు. రైతుల సమస్యల పరిష్కారంలో తొలుత కొంత గ్యాప్ ఉందని, తనతో వారు సమావేశమైన తరువాత

-మిగతా 2 లో



## విద్యుత్ శాఖపై అవగాహన లేదు

- డిప్యూటీ సీఎంవి పొంతన లేని గణాంకాలు
- భట్టి విక్రమార్కకు మాజీ మంత్రి హరీశ్‌రావు కౌంటర్

హైదరాబాద్ :-:- నవంబర్ 29 అక్షర వేదం

విద్యుత్ శాఖపై డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకు కనీస అవగాహన లేదని మాజీ మంత్రి హరీశ్ రావు విమర్శించారు. రెండేండ్ల నుంచి మంత్రిగా కొనసాగుతున్నా శాఖపై ఆయనకు ఎలాంటి పట్టు రాలేదని ఎద్దేవా చేశారు. ఈ మేరకు శనివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. స్టేట్ పవర్ సెక్టార్ శ్వేతపత్రం, క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీ-

-మిగతా 2 లో



## తెలంగాణకు తలమానికం కాజీపేట ఆర్ఎంయూ

- వచ్చే ఏడాది నుంచి ఉత్పత్తి ప్రారంభం
- తొలి దశలో రూ.521 కోట్లు
- కాజీపేట రైల్వే డివిజన్‌పై చర్చ లేదు : కేంద్ర బొగ్గు, గనుల శాఖమంత్రి జి.కిషన్‌రెడ్డి

వరంగల్ :- నవంబర్ 29 అక్షర వేదం

కాజీపేటలో నిర్మిస్తున్న రైల్వే మ్యానుఫాక్చరింగ్ యూనిట్ (ఆర్ఎంయు) తలమానికంగా నిలుస్తుందని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి తెలిపారు. శనివారం వరంగల్‌కు వచ్చిన మంత్రి కాజీపేట మండలం అయోధ్య పురంలో నిర్మిస్తున్న రైల్వే మ్యానుఫాక్చరింగ్ యూనిట్ పనులను పరిశీలిం చారు. అనంతరం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. 2-3 ఏండ్లలో తెలంగాణ రైల్వే నెట్‌వర్క్ రూపు




-మిగతా 2 లో

## రాష్ట్రావసరాలకే కొత్త విద్యుత్ ప్రాజెక్టులు

### గ్లోబల్ టెండర్ల ద్వారానే బిడ్ల ఖరారు



2 లో

- అభివృద్ధిని చూసి ఓర్వలేకే బీఆర్ఎస్ విమర్శలు
- విద్యుత్ రంగాన్ని నిర్లక్ష్యం చేసిన గత సర్కార్
- గ్రిడ్ల బేస్ లోడ్ కోసం థర్మల్ విద్యుత్ అనివార్యం
- సోలార్, హైడెల్ విద్యుత్ ప్రాజెక్టులపై ప్రత్యేక దృష్టి
- ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క



## హెలికాప్టర్ల కొనుగోలుకు రూ.7,995 కోట్లు

### నేవీ ఎంహెచ్-60ఆర్‌పై అమెరికాతో భారత్ ఒప్పందం

న్యూఢిల్లీ :

భారత నేవీ ఎంహెచ్-60ఆర్ హెలి కాప్టర్ల కొనుగోలు, ఐదేండ్ల పాటు నిర్వహణ కోసం రూ.7,995 కోట్లతో అమెరికా ప్రభుత్వంతో భారత రక్షణ మంత్రిత్వ శాఖ ఒప్పందం చేసుకున్నది. ఆగస్టు చివరలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారతీయ వస్తువులపై 50 శాతం సుంకాల విధింపు తర్వాత రెండు దేశాల సంబంధాల మధ్య నెలకొన్న ఉద్రిక్తతల నేపథ్యంలో..భారత్ ఈ ఒప్పందంపై సంతకం చేసింది. లాక్‌హీడ్ మార్టిన్ కార్పొరేషన్ తయారు చేసిన ఎంహెచ్-60 ఆర్, అత్యాధునిక ఏవియానిక్స్, సెన్సా ర్లతో బహుళ ఆపరేషన్లకు మద్దతు ఇవ్వడానికి

-మిగతా 2 లో

# రేపటి నుంచి పార్లమెంట్

మొదటి తరువాయి

సహకరించాలని కేంద్రం కోరనుంది. సోమవారం నుంచి ప్రారంభమయ్యే పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో కీలకమైన పౌర అణు ఇంధన రంగంలో ప్రయివేటు రంగానికి ఆహ్వానం పలికేందుకు ఉద్దేశించిన 'ఆటమిక్ ఎనర్జీ బిల్లు-2025'తో సహా పది కీలక బిల్లులు సభ ముందుకు రానున్నాయి. చండీగఢ్ కేంద్ర పాలిత ప్రాంతాన్ని రాజ్యాంగంలోని 240వ అధికరణ పరిధిలోకి తెచ్చే బిల్లును పార్లమెంటులో ప్రవేశపెడతామని తొలుత కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. అయితే పంజాబ్‌లోని అధికార ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్), ప్రతిపక్ష కాంగ్రెస్, శిరోమణి అకాలీదళ్ (ఎస్ఏడీ) పార్టీలు తీవ్రంగా వ్యతిరేకించాయి. దీంతో కేంద్ర ప్రభుత్వం ఈ బిల్లును పార్లమెంట్ ముందుకు తెచ్చే ఆలోచనను ఉపసంహరించుకుంది. ఆ బిల్లును ప్రవేశపెట్టే ఆలోచన ఏదీ లేదని కేంద్ర హౌం మంత్రి అమిత్ షానే ప్రకటించాల్సి వచ్చింది.

**ప్రతిపక్షాలు లేవనెత్తే అంశాలు**

పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో పలు అంశాలను లేవనెత్తేందుకు ప్రతిపక్షాలు కసరత్తు చేస్తున్నాయి. ప్రధానంగా దేశవ్యాప్తంగా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్(సర్), అదానీ అంశం, ఢిల్లీ పొల్యూషన్ వంటి అంశాలను లేవనెత్తే అవకాశాలున్నాయి. అలాగే హర్యానా, మహారాష్ట్ర, కర్నాటకలలో జరిగిన ఓట్ల చోరీ, ఎన్నికల కమిషన్ తీరుపై కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీసేందుకు ప్రతిపక్ష పార్టీలు సిద్ధంగా ఉన్నాయి. రైతుల సమస్య, దేశ భద్రత, ఢిల్లీలోని జరిగిన బాంబు దాడి ఘటనపై కేంద్ర వైఫల్యం, నిరుద్యోగం, ధరల పెరుగుదల తదితర అంశాలపై కూడా ప్రశ్నించేందుకు ప్రతిపక్షాలు యోచిస్తున్నాయి.

**పార్లమెంట్ ముందుకు తీసుకురానున్న బిల్లులు ఇవే..**

పార్లమెంటులో ప్రవేశపెట్టనున్న కీలకమైన బిల్లులలో 'ఆటమిక్ ఎనర్జీ బిల్లు-2025'తో పాటు సెక్యూరిటీస్ మార్కెట్స్ కోడ్ బిల్లు (ఎస్ఎంసీ)-2025, జాతీయ రహదారుల (సవరణ) బిల్లు, అర్బిట్రేషన్, కాన్సిలియేషన్ (సవరణ) బిల్లు, ఇన్సూరెన్స్ చట్ట (సవరణ) బిల్లు, ఇన్సాల్వెన్సీ, దివాలా కోడ్ (సవరణ) బిల్లు, కార్పొరేట్ చట్ట (సవరణ) బిల్లు, హైయర్ ఎడ్యుకేషన్ కమిషన్ ఆఫ్ ఇండియా బిల్లు-2025, మణిపూర్ గూడ్స్ అండ్ సర్వీసెస్ టాక్స్ (సవరణ) బిల్లు-2025, జన్ విశ్వాస్ (నిబంధనల సవరణ) బిల్లు-2025 ఉన్నాయి. సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా చట్టం-1992, డిపాజిటరీస్ చట్టం-1996, సెక్యూరిటీస్ కాంట్రాక్ట్స్ (నియంత్రణ) చట్టం-1956లను విలీనం చేసేందుకు 'సెక్యూరిటీస్ మార్కెట్స్ కోడ్ బిల్లు-2025'ను కేంద్రం తీసుకువస్తోంది.

# మూడు తరాలను ముంచిన కాంగ్రెస్

మొదటి తరువాయి

మాట్లాడుతూ తెలంగాణ ప్రజల ఆకాంక్షకు వ్యతిరేకంగా ఈ ప్రాంతాన్ని బలవంతంగా ఆంధ్రప్రదేశ్‌లో విలీనం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. తొలి దశ తెలంగాణ ఉద్యమాన్ని అణచివేసి, ఉద్యమకారులను కాల్చి చంపిందని వాపోయారు. ఆ తర్వాత గెలిచిన తెలంగాణ ప్రజా సమితి 11 మంది ఎంపీలను కాంగ్రెస్‌లో కలుపుకుని తెలంగాణ రాష్ట్ర ఆకాంక్షను చంపేందుకు ప్రయత్నించిందని విమర్శించారు. అనంతరం మలి దశ ఉద్యమంలోనూ తెలంగాణ రాష్ట్ర ఆకాంక్షను నీరుగార్చేందుకు కాంగ్రెస్ ప్రయత్నించిందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఎజెండాగా 2004లో బీఆర్ఎస్ (నాడు టీఆర్ఎస్) నుంచి గెలిచిన ఎమ్మెల్యేలను ఫిరాయింపులకు ప్రోత్సహించిందని చెప్పారు. ప్రజల ఆకాంక్షలను గుర్తించకుండా నాడు రాష్ట్రంలో, కేంద్రంలో ఉన్న ఆ పార్టీ నిర్లక్ష్యం చేస్తుండటంతో విశ్వాసానికి విశ్వరూపం, మొండి, జగమొండి అయిన కేసీఆర్ 2009 నవంబర్ 29న ఆమరణ నిరాహారదీక్ష చేపట్టారని తెలిపారు. దీంతో ఆ ఏడాది డిసెంబర్ 9న నాటి కేంద్ర హౌంశాఖ మంత్రి చిదంబరం పార్లమెంటులో తెలంగాణ రాష్ట్ర ప్రక్రియపై ప్రకటన చేశారని వివరించారు. కేసీఆర్ దొంగదీక్ష చేశారంటూ ఏనాడు తెలంగాణ ఉద్యమంలో లేని టీపీసీసీ అధ్యక్షులు మహేశ్ కుమార్ గౌడ్



విమర్శిస్తున్నారని ఎద్దేవా చేశారు. కేసీఆర్ చేసింది దొంగ దీక్షే అయితే నాడు ఆ దీక్షను విరమించాలంటూ పార్లమెంటు సాక్షిగా కాంగ్రెస్ ప్రభుత్వంలోని హౌం మంత్రి చిదంబరం ఎందుకు విజ్ఞప్తి చేశారని ఆయన ప్రశ్నించారు. తొలి దశ ఉద్యమంలో తొలి శత్రువుగా మారిన కాంగ్రెస్ తెలంగాణకు శాశ్వత శత్రువుగా ఉన్నదని చెప్పారు. ఢిల్లీ తోలుబొమ్మలు, గుజరాత్ కీలుబొమ్మలు, ఢిల్లీకి కప్పం కడుతూ సామంతులుగా ఉన్న వారితో ఎప్పటికైనా రాష్ట్రానికి ప్రమాదమని కాంగ్రెస్, బీజేపీలను ఉద్దేశించి ఆయన ఘాటు వ్యాఖ్యలు చేశారు. తెలంగాణను కాపాడేది గులాబీ జెండా, కేసీఆర్ గళమే అని స్పష్టం చేశారు. యువతరం ఏడుతరాల చరిత్ర తెలుసుకోవాలనీ, లేకపోతే విలన్లే హీరోలుగా తప్పుదోవ పట్టిస్తారని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డికి దమ్ముంటే పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలతో రాజీనామాలు చేయించి, మళ్లీ పోటీ చేయించాలని కేటీఆర్ సవాల్ విసిరారు. ఫిరాయింపులను ప్రోత్సహించిన చరిత్ర కాంగ్రెస్ పార్టీదని దుయ్యబట్టారు. ఉద్యమంలో పట్టువిడుపులతో ముందుకు సాగిన కేసీఆర్ చాణక్యం వల్లనే తెలంగాణ ఏర్పాటు సాధ్యమైందని, ఇందులో భాగంగా ఎన్నో పదవీ త్యాగాలు, ఎన్నో రాజీనామాలు ఉన్నాయని గుర్తుచేశారు. తెలంగాణ సోయి లేని పార్టీలతో ఏనాటికైనా ప్రమాదమే అని హెచ్చరించారు. బీఆర్ఎస్ ఫీనిక్స్ పక్షిలా మళ్లీ తిరిగి లేస్తుందని అన్నారు. ఉద్యమ పార్టీ, అధికార పార్టీ, ప్రతిపక్ష పార్టీగా ఏ స్థానంలో ఉన్నా బీఆర్ఎస్ ఎప్పటికీ ప్రజాపక్షమేనని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు తలసాని శ్రీనివాస్ యాదవ్, మహమూద్ అలీ, శాసనమండలి డిప్యూటీ చైర్మెన్ బండ ప్రకాష్, నగర ప్రజా ప్రతినిధులు, ముఖ్య నేతలు పాల్గొన్నారు.

## విద్యుత్ శాఖపై అవగాహన లేదు

మొదటి తరువాయి

2025లను భట్టి విడుదల చేశారనీ, కానీ శనివారం పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌లో చెప్పిన గణాంకాలకు ఒకదానికొకటి పొంతన లేకుండా ఉన్నాయని తప్పుబట్టారు. తన శాఖకు సంబంధించిన విషయాలపై ఏ మాత్రం అవగాహన లేని డిప్యూటీ సీఎం.. ఇతరులను రాజకీయాలకు పనికి రారంటూ వ్యాఖ్యానిస్తారా? అని ప్రశ్నించారు. కమీషన్లపై ఉన్న శ్రద్ధ పాలసీలపై ఉంటే ఇలాంటి పొరపాట్లు జరగవని ఆయన ఎద్దేవా చేశారు. ”స్టేట్ పవర్ సెక్టార్ శ్వేతపత్రం పేజీ నెంబర్ 7లో 2023 డిసెంబర్ ఒకటి నాటికి సోలార్ కెపాసిటీ 6,123 మెగావాట్లు అని, మొత్తం కాంట్రాక్టెడ్ కెపాసిటీ 19,475 అని చెప్పారు. 2025 జనవరి 11న విడుదల చేసిన క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీ పేజీ నెం.8లో కరెంట్ ఇన్‌స్టాల్డ్ కెపాసిటీ 5,415 మెగావాట్లని అన్నారు. అప్ కమింగ్ 2,474 అనీ, మొత్తం 7,889 మెగావాట్లు అని తెలిపారు. 2023లో 6,123 మెగావాట్లు ఉంటే 2025 నాటికి 5,415 మెగావాట్లు ఎలా అయ్యింది? పెరుగుతుందా?తగ్గుతుందా?, శనివారం ఇచ్చిన పీపీటీలో చెప్పిన లెక్కలను సైతం గతంలో ప్రకటించిన పాలసీ, శ్వేతపత్రంతో పోల్చి చూసుకున్నారా?” అని హరీశ్‌రావు డిప్యూటీ సీఎంను ప్రశ్నించారు. ”క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీ పేజీ నెంబర్ 8లో తెలంగాణ కరెంట్ కాంట్రాక్టెడ్ కెపాసిటీ 26,212 మెగావాట్లు అని పేర్కొన్నారు. అదే పాలసీ పేజీ నెంబర్ 10లో 2029-30 నాటికి 49,104 మెగావాట్లు అని తెలిపారు. 2034-35కు 66,694 మెగావాట్లు అని తేల్చారు.

### తెలంగాణకు తలమానికం కాజీపేట ఆర్ఎంయూ

మొదటి తరువాయి

రేఖలు మారనున్నాయన్నారు. 2023 జులైలో ప్రధాని మోడీ శంకుస్థాపన చేసిన ఈ యూనిట్ పనులు అత్యంత వేగంగా జరుగుతున్నాయన్నారు. మొదటి దశలో రూ.521 కోట్లతో ఈ పనులను రైల్వే వికాస్ నిగం లిమిటెడ్ (ఆర్‌విఎన్‌ఎల్) చేపట్టిందన్నారు. ఇప్పటికే 75 శాతం పనులు పూర్తయ్యాయని, వచ్చే ఏడాది ఉత్పత్తి ప్రారంభమవుతుందని చెప్పారు. 160 ఎకరాలలో ఈ యూనిట్‌ను నిర్మిస్తున్నా మన్నారు. ఈ ఫ్యాక్టరీని డే లైటింగ్ వుండే విధంగా ఫ్రీ లైటింగ్, ఫ్రీ వెంటిలేషన్‌తో నిర్మించారన్నారు. దీంతో విద్యుత్ ఆదా అవుతుందన్నారు.

**ఇఎంయు, ఎంఇఎంయుల తయారీ**

16 కోచ్‌లతో కూడిన ఇఎంయు, ఎంఇఎంయులను రూపొందించనున్నారని మంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. రాష్ట్రంలో ఇప్పటికే వంద శాతం విద్యుద్ధీకరణ పనులను పూర్తి చేశామన్నారు. ప్రమాదాలను నివారించే 'కవచ్' వంటి రక్షణ వ్యవస్థ మొదటగా మన దక్షిణ మధ్య రైల్వేలోనే అమలు చేయడం జరిగిందన్నారు. రాష్ట్రంలో ఏకకాలంలో 40 రైల్వే స్టేషన్ల పునర్నిర్మాణ పనులు జరుగుతున్నాయన్నారు. సికింద్రాబాద్, కాచిగూడ, నాంపల్లి వంటి మూడు ప్రధాన టర్మినల్స్‌పై రైల్వే శాఖ ప్రధానంగా దృష్టి సారించిందన్నారు. ఆదిలాబాద్-ఆర్మూర్, హైద్రాబాద్-మెదక్, హైదరాబాద్-సిద్దిపేట మార్గాల్లో కొత్త రైల్వే లైన్‌లను ఏర్పాటు చేస్తున్నామన్నారు. కొమురవెల్లికి నూతన రైల్వే లైన్‌ను నిర్మిస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రూ.1000 కోట్లు ఇవ్వడానికి వెనుకడుగు వేసినా ఎంఎంటీఎస్ రెండో దశను పూర్తి చేశామని చెప్పారు.

# రాష్ట్రావసరాలకే కొత్త విద్యుత్ ప్రాజెక్టులు

**గ్లోబల్ టెండర్ల ద్వారానే బిడ్ల ఖరారు**
**అభివృద్ధిని చూసి ఓర్వలేకే బీఆర్ఎస్ విమర్శలు**
**విద్యుత్ రంగాన్ని నిర్లక్ష్యం చేసిన గత సర్కార్**
**గ్రిడ్ల బేస్ లోడ్ కోసం థర్మల్ విద్యుత్ అనివార్యం**
**సోలార్, హైడెల్ విద్యుత్ ప్రాజెక్టులపై ప్రత్యేక దృష్టి**
**ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క**

హైదరాబాద్



ప్రపంచంతో పోటీ పడుతూ వేగంగా అభివృద్ధి చెందుతున్న తెలంగాణ రాష్ట్రావసరాల కోసమే కొత్త విద్యుత్ ప్రాజెక్టులను ప్రతిపాదించామని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్‌తో కలిసి శనివారం హైదరాబాద్‌లోని ప్రగతిభవన్‌లో ఇంధనరంగ అవసరాలు, రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై ఆయన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. రామగుండం, పాల్వంచ, మక్తల్‌లలో మూడు కొత్త థర్మల్ పవర్ ప్లాంట్లను నిర్మించాలని రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయించడంపై ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలను ఆయన తిప్పి కొట్టారు. గ్రిడ్ స్టెబిలిటీ, ప్రజా అవసరాల ను దృష్టిలో పెట్టుకుని కొత్త ప్రాజెక్టులు చేపట్టామని చెప్పారు. ”గ్రిడ్‌ను స్థిరంగా ఉంచటానికి థర్మల్ పవర్ కూడా తప్పనిసరి. పునర్వినియోగం మాత్రమే సరిపోదు. బేస్‌లోడ్ లేకపోతే తెలంగాణ కూడా స్పెయిన్ పోర్చుగల్ అనుభవాలని చవి చూడాల్సి ఉంటుంది. గ్రిడ్ కుప్పకూలితే రాష్ట్రానికి రోజుకు రూ.15 వేల నుంచి రూ.20 వేల కోట్ల నష్టం వాటిల్లుతుంది. ఆస్పత్రులు, రక్షణ, రవాణా, టెలికాం, డేటా సెంటర్లు మొదలగు కీలకరంగాలన్ని తీవ్రంగా దెబ్బతింటాయి. జాతీయ లక్ష్యాలకు అనుగుణంగా గ్రిడ్‌లను రక్షించడానికి 5 వేల నుంచి 6వేల మెగావాట్ల థర్మల్ సామర్థ్యాన్ని పెంచాలి” అని భట్టి వివరించారు. పదేండ్ల పాలనలో విద్యుత్ రంగాన్ని బీఆర్ఎస్ నిర్లక్ష్యం చేసిందని ఆరోపించారు. కాలం చెల్లిన టెక్నాలజీని ఉపయోగించి రాష్ట్రానికి అన్యాయం చేసిందన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు తాము సబ్ క్రిటికల్ థర్మల్ ప్లాంట్లను వ్యతిరేకించామని గుర్తు చేశారు. అదే క్రమంలో కొత్తగా నిర్మించే ప్లాంట్లను సూపర్ క్రిటికల్ విధానంలో ఏర్పాటు చేస్తున్నామని స్పష్టం చేశారు. హిట్ హెడ్ వద్దనే థర్మల్ ప్లాంట్ ఏర్పాటు చేయాలనేది ప్రభుత్వ లక్ష్యమని భట్టి స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు గ్లోబల్ టెండర్ల ద్వారా తక్కువ కోట్ చేసిన బిడ్లను ఖరారు చేస్తామని స్పష్టం చేశారు. ఇందులో ఎలాంటి అవినీతికి ఆస్కారం లేదని తేల్చి చెప్పారు. అభివృద్ధిని చూసి ఓర్వలేక, బీఆర్ఎస్ ఆరోపణలు చేస్తున్నదని దుయ్యబట్టారు.

# అధిష్టాన నిర్ణయమే శిరోధార్యం

మొదటి తరువాయి

బీజేపీ-జేడీఎస్ దుష్ప్రచారం

కాంగ్రెస్ నాయకత్వంలో ఏదో జరిగిపోతోందన్నట్లుగా బీజేపీ, జేడీఎస్ దుష్ప్రచారం చేస్తున్నాయని సిద్ధరామయ్య పేర్కొన్నారు. తనకు, డీకే శివకుమార్‌కు మధ్య గతంలో ఎలాంటి భేదాభిప్రాయాలు లేవని.. ఇకముందు కూడా ఉండబోవని తెలిపారు. కేసీ వేణుగోపాల్ సూచన మేరకు జరిగిన అల్పాహార భేటీ కేవలం గందరగోళానికి తెర దించడానికి మాత్రమే జరిగిందని, ఇందులో ఏ విషయంపైనా చర్చించలేదని ఆయన చెప్పారు. ప్రస్తుతం తమ పార్టీ 2028 ఎన్నికలు, స్థానిక ఎన్నికల పైనే ప్రధానంగా దృష్టిసారించినట్లు తెలిపారు. 2028లో కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా పని చేస్తామన్నారు.

వేచివుండడానికి సిద్ధమే : శివకుమార్

నాయకత్వం విషయంలో అధిష్టానమే నిర్ణయమే శిరోధార్యమని శివకుమార్ పునరుద్ఘాటించారు. ఇంతకాలం తనను పార్టీ పెద్దలు వేచి ఉండాలని సూచించడంతో తాను ఎదురుచూస్తున్నానని, అయితే ఇంకొంతకాలం కూడా వేచి ఉండడానికి తాను సిద్ధమేనని తెలిపారు. తాము పార్టీకి విశ్వసపాత్రులైన సైనికుల్లా పని చేస్తున్నామన్నారు. ప్రస్తుతం పార్టీ పలు సమస్యలు ఎదుర్కొంటోందని.. 2028లో రానున్న కర్నాటక ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని ఆయన తెలిపారు. కాగా ఈ సమావేశం అనంతరం డీకే శివకుమార్ ఢిల్లీకి వెళ్లారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీతోనూ, పార్టీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గేతోనూ ఆయన సమావేశం కానున్నట్లు శివకుమార్ సన్నిహితులు తెలిపారు. సామాజిక మాధ్యమాల్లోనూ ఇరువురు నేతలు ఆసక్తికర రీతిలో పోస్టులు పెట్టారు. ' ఈ రోజు డీకే శివకుమార్‌తో కలిసి అల్పాహారం స్వీకరించాం. కొంత సేపు కలిసి మాట్లాడుకున్నాం' అని సిద్ధరామయ్య పోస్టు చేయగా.. 'రాష్ట్ర ప్రయోజనాల కోసం ఒక ఫలప్రదమైన చర్చ జరిగింది' అని శివకుమార్ తెలిపారు.

# 9న డ్రోన్‌షో

మొదటి తరువాయి

రికార్డు యునైటెడ్ అరబ్ ఎమిరెట్స్ అబుదాబీ పేరిట ఉంది. 2025 నూతన సంవత్సర వేడుకల సందర్భంగా 2,131 డ్రోన్లతో 'హ్యాపీ న్యూఇయర్' అనే వాక్యాన్ని ప్రదర్శించి ఈ రికార్డును అందుకుంది. అంతకు మించిన సంఖ్యలో డ్రోన్లను ఉపయోగించి గ్లోబల్ సమ్మిట్ ముగింపు వేడుకల్లో అద్భుతమైన డ్రోన్ షో నిర్వహించ నుంది. డ్రోన్‌షోతో తెలంగాణ రైజింగ్ నినాదాన్ని గగనతలంలో ప్రదర్శించి ప్రపంచ రికార్డు అధిగమించేందుకు ఏర్పాట్లు చేస్తున్నది.


## కారుణ్య నియామక దరఖాస్తు గడువు ఏడాదే.

మొదటి తరువాయి

జస్టిస్ అపరేశ్ కుమార్ సింగ్, జస్టిస్ జీఎం మొహియుద్దీన్ ధర్మాసనం ఇటీవల విచారణ జరిపింది. సింగిల్ జడ్జి ఉత్తర్వులు జీవో 887కి వ్యతిరేకంగా ఉన్నట్టు తేల్చింది. భర్త మరణించిన ఏడాదిలోగానే కారుణ్య నియామకానికి దరఖాస్తు చేసుకోవాలని, లేనిపక్షంలో కారుణ్య నియామకానికి అనర్హులని తీర్పు చెప్పింది.

## వచ్చే మూడ్రోజులు తేలికపాటి వర్షాలు

హైదరాబాద్,



నైరుతి బంగాళాఖాతంలో దిత్వా తుఫాన్ కారణంగా రానున్న మూడ్రోజులు రాష్ట్రంలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉన్నదని వాతావరణశాఖ శనివారం ఒక ప్రకటనలో తెలిపింది. వచ్చే 48గంటల్లో ఆకాశం మేఘావృతమై ఉంటుందని, నగరంలోని కొన్ని ప్రాంతాల్లో తేలికపాటి వర్షం పడే అవకాశం ఉన్నట్టు వెల్లడించింది.సోమవారం ఖమ్మం, నల్లగొండ, సూర్యాపేట, నాగర్‌కర్నూలు జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్టు పేర్కొన్నది. ఈ క్రమంలో ఆయా జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసినట్టు తెలిపింది.

## హెలికాప్టర్ల కొనుగోలుకు రూ.7,995 కోట్లు

మొదటి తరువాయి

రూపొందించ బడినదిగా అధికారులు తెలిపారు. ఈ హెలికాప్టర్ ఎలాంటి వాతావరణాన్నైనా తట్టుకోగల సామర్థ్యం కలిగి ఉన్నదని వివరించారు.రక్షణమంత్రిత్వ శాఖ వివరాల ప్రకారం.. సస్టైన్‌మెంట్ సపోర్ట్ అనేది ఒక సమగ్ర ప్యాకేజీ అని, ఇందులో విడిభాగాలు, సహాయక పరికరాలు, ఉత్పత్తి మద్దతు, శిక్షణ, సాంకేతిక సహకారం , భాగాల మరమ్మతు, నిర్వహణ అంశాలు ఉన్నాయని పేర్కొన్నది. ఇది దేశంలోని ఛాపర్‌ల కోసం ఇంటర్మీడియట్-స్థాయి కాంపోనెంట్ మరమ్మతులు, ఆవర్తన నిర్వహణ తనిఖీ సౌకర్యాలు ఏర్పాటు చేయడానికి కూడా సహకరిస్తుందని అధికారులు చెబుతున్నారు. మొదటి మూడు ఎంహెచ్-60ఆర్ హెలికాప్టర్లు 2021లో భారతదేశానికి డెలివరీ అయ్యాయని, మిగతా వాటికి ట్రంప్ టారిఫ్‌ల అనంతరం భారత్ తాజా ఒప్పందం చేసుకున్నది.

# ఏపీలో 3 ప్రాంతీయ జోన్లు

మొదటి తరువాయి

అన్నింటిపైనా స్పష్టత వచ్చిందన్నారు. రెండో దశ భూ సమీకరణ వల్ల రైతులకే ఉపయోగమని, ఈ అంశాన్ని వారికి వివరించానని తెలిపారు. అమరావతి మున్సిపాల్టీగా మిగిలిపోకుండా మహానగరంగా అభివృద్ధి చెందితే ఎలాంటి ఫలితాలు ఉంటాయో రైతులు అర్థం చేసుకున్నారని తెలిపారు. రైతులు కోరిన క్యాపిటల్ గెయిన్స్ మినహాయింపు అంశాన్ని కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌కు వివరించానని తెలిపారు. దీనిపై కేంద్రం చర్చించి నిర్ణయం తీసుకుంటుందని తెలిపారు. రైతుల సమస్యల పరిష్కారం కోసం నియమించిన త్రిసభ్య కమిటీ నిరంతరం వారితో సంప్రదింపులు జరుపుతోందన్నారు. రాజధాని రైతులంతా అమరావతి ప్రాంత అభివృద్ధి అసోసియేషన్ కింద అంతా ఒకే జెఎసిగా ఏర్పడితే వారితో సంప్రదిస్తూ అన్ని సమస్యలూ పరిష్కరిస్తామన్నారు. రాజధాని చుట్టుపక్కల ప్రాంతాల్లో లేఅవుట్లకు అనుమతుల సమస్యను త్వరలోనే పరిష్కారం చేస్తానని తెలిపారు. రాజధాని ప్రాంత అభివృద్ధి సంస్థ (సిఆర్‌డిఎ) అధికారులు, సిబ్బందిపై వస్తున్న ఫిర్యాదులపై విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని చెప్పారు. భూములు త్యాగాలు చేసిన రైతుల సమస్యలు పరిష్కరించకుండా లంచం డిమాండ్ చేస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. పోలవరం ప్రాజెక్టును గోదావరి పుష్కరాల నాటికి పూర్తిచేసే దిశగా కృషి చేస్తున్నామని చెప్పారు.

# దశ దిశ మార్చిన దీక్షా దివస్..!






**- నాటి ఉద్యమ జ్ఞాపకాలు.. నేటి యువతకు దీక్షూచి: బిఆర్ఎస్ నాయకులు వ్యాల్ల హరిష్ రెడ్డి**


**అక్షరవేదం/గోదావరిఖని: నవంబర్29**
తెలంగాణ ఉద్యమ దశ దిశను మార్చిన దీక్షా దివాస్ కార్యక్రమంలో భాగంగా శనివారం గోదావరిఖని లో అమరుల స్థూపానికి ఘనంగా నివాళులర్పించి, కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ముఖ్యఅతిథిగా రాష్ట్ర బి ఆర్ ఎస్ నాయకులు వ్యాల్ల హరిష్ రెడ్డి మాట్లాడుతూ...తెలంగాణ ఉద్యమచరిత వేల పుటల బృహత్ గ్రంథం. ఉద్యమ పథంలో కీలక పరిణామాలు, మరుపురాని సందర్భాలు కోకొల్లలు అన్నారు. రాష్ట్రసాధన ఉద్యమాన్ని మలుపుతిప్పి, గెలుపు వైపు నడిపించిన అరుదైన ఘట్టం.. దీక్షా దివస్! అది కేసీఆర్ సంకల్ప బలానికి, దీక్షాదక్షతకు సాక్ష్యం! అది అరవై ఏండ్ల పోరాటానికి క్లైమాక్స్ ఎపిసోడ్ ఆ 11 రోజులు.. తెలంగాణ నలుదిశలను ఏకం చేసింది. 'ప్రత్యేక రాష్ట్రం వచ్చుడో.. కేసీఆర్ సచ్చుడో!' 'కేసీఆర్ శవయాత్రో.. తెలంగాణ జైత్రయాత్రో!' అని గర్జించేంత ధైర్యం, తన ఉద్యమంపై నమ్మకం ఏ నాయకుడికి ఉంటుంది? ఒక్క కేసీఆర్‌కు తప్ప. అందుకే రాష్ట్ర సాధన కోసం రణగర్జన చేసి కేసీఆర్ చేపట్టిన ఆమరణ దీక్ష. గల్లీ గల్లీని కదలించింది. ఢిల్లీని వణికించింది. 2009 నవంబర్ 29... వలస పాలనపై అంతిమ సమరానికి సన్నద్ధమైన తెలంగాణం..పోరు గడ్డపై నిలబడి తెలంగాణ తరపున కేసీఆర్ చేసిన ఆమ 'రణం'..ఒక్క పిలుపుతో కేసీఆర్ వెంట నడిచిన తెలంగాణ జన సైన్యం..ముక్కోటి తెలంగాణ బిడ్డల ఆకాంక్షలే ఆయన కవచం... పోరు భూమిలో మరణానికి ఎదురు వెళ్లిన కేసీఆర్ మొండి ధైర్యం....అకుంఠిత దీక్షను చూసి ఆశ్చర్య పోయిన వైనం....తెలంగాణ ప్రకటన రూపంలో కేసీఆర్ సాధించిన అద్భుత విజయం.... తెలంగాణ స్వరాష్ట్ర పోరాటానికి సగర్వంగా జై కొడుతూ..కేసీఆర్ అద్భుత పోరాటాన్ని స్మరించుకుంటూ.... దీక్షా దివస్‌ను జరుపుకుందామని, నేటి యువతకు ఆదర్శం అని హరీష్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ఐత శివ కుమార్, రమణ రెడ్డి, రవి నాయక్, బక్కి కిషన్, మెరుగు చంద్రమొగిలి, జాహిద్ పాషా, కృష్ణ స్వామి, అనుముల కళావతి, పరుశ స్వాతి, రామస్వామి, అల్లి గణేష్, బోట్ల పోషం, బూరుగు వంశీక్రిష్ణ, అత్తరుదిన్, బోట్ల పోషం, ఉదయ్, శ్రీనివాస్ రావు, సిగిరి రాము, నడిపల్లి సాయి, షరీప్, తిరుమల్, గొర్రె శంకర్, గొర్రె నర్సింగ్,కొండ సురేష్, అనిల్, పోయిల రవి, శ్యామ్, ప్రవీణ్, యుగేందర్, తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి విశ్రాంత ఉద్యోగుల వెల్ఫేర్ అసోసియేషన్ సమావేశం



**అక్షర వేదం:నవంబర్ 29,రామగిరి**
శనివారం సెంటినరీ కాలనీలోని రాణిరుద్రమ దేవి స్టేడియంలో సింగరేణి విశ్రాంత ఉద్యోగుల వెల్ఫేర్ అసోసియేషన్ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో విశ్రాంత ఉద్యోగుల ఎదుర్కొంటున్న పలు సమస్యలు పెన్షన్ పెరుగుదల,అన్ లిమిటెడ్ మెడికల్ వసతి,గృహ వసతి,ఫ్రీ బస్ సౌకర్యం ఇంకా అనేక సమస్యల పై చర్చించి యాజమాన్యం,ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.స్థానిక సంస్థల ఎన్నికలలో విశ్రాంత ఉద్యోగుల గెలుపు కోసం ప్రతి విశ్రాంత ఉద్యోగి అండగా నిలవాలని తీర్మానించడం జరిగింది.2025 డిసెంబర్ 29 న వివిధ ప్రాంతాలలో ఉన్నటువంటి సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సమావేశం సెంటినరీ కాలనీలో నిర్వహించి భవిషత్ కార్యక్రమాల గురించి చర్చించారు.ఈ సమావేశంలో సింగరేణి ఆల్ రిటైర్మెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు గౌతం శంకరయ్య,ఉపాధ్యక్షులు వేగోలపు మల్లయ్య,చిలుకల జవహర్,ప్రధాన కార్యదర్శి పట్నం సత్యనారాయణ,ట్రెజర్ వంగ రాజసమ్మయ,జాయింట్ సెక్రటరీ తోట మొండయ్య నాయకులు మహమ్మద్ రఫీ,పాముల శేషగిరి, కె.మహేందర్,రామిడి వెంకటేశ్వర్లు,చిట్టవేన రాజేశం,మాస లక్ష్మయ్య,యం.డి.సలీం,నూనె రాజేశం,కె పి హెచ్ ఐలయ్య,కొండ సమ్మయ్య,కె.శ్రీనివాస్ రెడ్డి,కటకం సుగుణాకర్,కొండపల్లి మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

## సిసిడి డిస్పెన్సరీ నీ ఆకస్మిక అతనికి చేసిన చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కిరణ్ రాజ్



**అక్షర వేదం:నవంబర్29, రామగిరి**
శనివారం ఆర్జీ త్రీ సెంటినరి కాలనీ డిస్పెన్సరీ ఆకస్మిక తనిఖీ చేసిన చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కిరణ్ రాజ్,డిస్పెన్సర్ ను సందర్శించి సమస్యలను తెలుసుకున్నారు,అన్ని రికార్డులను పరిశీలించారు.స్టాఫ్ సమస్యలను తెలుసుకున్నారు వారితోపాటు డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి మెడికల్ సూపర్డెంట్ సిసిడి డిస్పెన్సరీ ఇంచార్జ్ స్టాఫ్ నర్స్ దుబ్బాక జ్యోతి రెడ్డి, పారామెడికల్ సిబ్బంది ఉన్నారు.

# జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి:వంశీ

**టీయుడబ్ల్యూజె ఐజెయు పెద్దపల్లి ఆద్వర్యంలో ధర్నా..**



**అక్షరవేదం/గోదావరిఖని: నవంబర్ 29**
జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ టీయుడబ్ల్యూజే ఐజెయు జిల్లా శాఖ ఆద్వర్యంలో శనివారం పెద్దపల్లి బస్టాండ్ వద్ద ధర్నా చేపట్టారు. రాష్ట్ర కమిటీ ఆద్వర్యంలో డిసెంబర్ 3న హైదరాబాద్లో నిర్వహించతలపెట్టిన మహా ధర్నా కరపత్రాలు ఆవిష్కరించారు. జర్నలిస్టులకు తక్షణమే అక్రిడిటేషన్ కార్డులు జారీ చేయాలని, ఆరోగ్య భీమా పథకాన్ని పునరుద్ధరించాలని, అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని, వృత్తి కమిటీ వెంటనే ఏర్పాటు చేయాలని జర్నలిస్టులు డిమాండ్ చేశారు. డిసెంబర్ 3న హైదారాబాద్ మాసాబ్ ట్యాంక్ రాష్ట్రసమాచార కమీషనర్ కార్యాలయం వద్ద ఉదయం 10 గంటలకు జరిగే మహా ధర్నా కార్యక్రమానికి జాతీయ, రాష్ట్ర, జిల్లా, మండల కమిటీల నాయకులు, యూనియన్ సభ్యులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బుర్ర సంపత్ కుమార్, జిల్లా అధ్యక్షులు వంశీ విధ్యానంద్, ప్రధాన కార్యదర్శి నారాయణదాసు అశోక్ కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కోల లక్ష్మణ్ గౌడ్, టికె శ్రీనివాస్, రాష్ట్ర ఆఫిషియల్ కమిటీ సభ్యులు సామల హరికృష్ణ, జిల్లా నాయకులు జక్కం సత్యనారాయణ, పూదరి కుమార్, పందిళ్ళ శ్యాంసుందర్, గడ్డం శ్యాంసుందర్, కె ఎస్ వాసు, డి చంద్రశేఖర్, సురభి శ్రీధర్, దబ్బెట శంకర్, ఇజ్జగిరి సమ్మయ్య, యూనియన్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉద్యోగ విరమణ పొందనున్న ఉద్యోగికి ఆత్మీయ సన్మానం




**అక్షర వేదం: నవంబర్ 29,రామగిరి**
శనివారం జి.యం కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమంలో భాగంగా ఈ నెల 30న ఉద్యోగ విరమణ పొందనున్న ఫైనాన్స్ విభాగంలో జనరల్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న సర్వోత్తమ్ ను రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు లు ఇతర అధికారులు, ఉద్యోగులు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్వోత్తమ్ సింగరేణి సంస్థలో 34 సంవత్సరాల 11 నెలల పాటు వివిధ గనులు,విభాగాలలో విధేయతతో, అంకితభావంతో అందించిన సేవలు అందరికీ ఆదర్శమన్నారు.ఉద్యోగ విరమణ అనంతరం వారి శేష జీవితం ఆయురారోగ్యాలతో గడపాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఎస్వోటు జి.యం లు బండి సత్య నారాయణ,బి.వి.సత్య నారాయణ, విభాగాధిపతులు సి.జె.సురేఖ, బి.సుదర్శనం,ఇతర అధికారులు,ఉద్యోగులు పాల్గొన్నారు.

# టీఎన్జీవో జిల్లా కార్యదర్శి ఉద్యోగ విరమణ..!



**అక్షరవేదం/గోదావరిఖని: నవంబర్29**
పెద్దపల్లి జిల్లా టిఎన్జీఓ కార్యదర్శి పిస్క సత్యనారాయణ పదవీ విరమణ కార్యక్రమం శనివారం ఘనంగా జరిగింది. పదవీ విరమణతో పాటు పిస్క పద్మజ- సత్యనారాయణ షష్టిపూర్తి మహోత్సవం కూడా టిఎన్జీఓ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలో ముఖ్య అతిథిగా రాష్ట్ర టిఎన్జీఓ సంఘం అధ్యక్షులు, ఉద్యోగ సంఘాల జేఏసీ చైర్మన్ మారం జగదీశ్వర్ హాజరయ్యారు. పెద్దపల్లి జిల్లా టిఎన్జీఓ సంఘం అధ్యక్షులు, ఉద్యోగ సంఘాల జేఏసీ చైర్మన్ బొంకూరి శంకర్ సమావేశానికి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మారం జగదీశ్వర్ మాట్లాడుతూ... ఒక పదవీ విరమణ కార్యక్రమం ఇంత ఘనంగా జరగడం ఈ మధ్య చూడలేదని, పదవి విరమణ తో పాటు షష్ఠి పూర్తి జరపడం కొత్త సంప్రదాయమని కొనియాడారు. అలాగే ఉద్యోగుల సమస్యలు తీరాలంటే ఉద్యోగులందరూ కలిసి రావాలని, సంఘాలకు నాయకులకు అండగా నిలవాలని, ఉద్యోగ సమస్యలు తీర్చడానికి తాను అహర్నిశలు కృషి చేస్తానని, పెద్దపల్లి జిల్లాను శంకర్ నాయకత్వంలో అద్భుతంగా నడిపిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా టీఎన్జీఓ అర్బన్ అధ్యక్షులు అయిరెడ్డి సందీప్ రెడ్డి, రామగుండం అధ్యక్షులు జగన్, సందీప్ రావు, రాజనరేందర్, హాస్టల్ వెల్ఫేర్ తరపున రమేష్, జిల్లా ఉద్యోగులందరూ భారీ సంఖ్యలో హాజరయ్యారు.

## చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ కు రాష్ట్రస్థాయిలో ఎంపికైన మంథని బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులు




**అక్షర వేదం/మంథని,నవంబర్29:**
తెలంగాణ విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న చెకుముకి జిల్లా స్థాయి సైన్స్ టాలెంట్ టెస్ట్ లో మంథని బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థుల బృందం విక్రాంత్, మణిచరణ్,సుశ్రుత అద్భుత ప్రతిభ కనబరిచి మొదటి స్థానంలో నిలిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు.శుక్రవారం రోజున పెద్దపల్లి బాలికల ఉన్నత పాఠశాల వేదికగా జరిగిన జిల్లా స్థాయి చెకుముకి సైన్స్ సంబరాల్లో భాగంగా జరిగిన టాలెంట్ టెస్టులో పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల నుంచి మండల స్థాయి విజేతలు ఈ పోటీలలో పాల్గొనగా ఇంగ్లీష్ మీడియం విభాగంలో మంథని బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ చూపి మొదటి స్థానంలో నిలిచారు.ఈ పోటీలో గెలుపొందిన విద్యార్థులు వచ్చే డిసెంబర్ 12,13,14 తేదీల్లో కరీంనగర్ వేదికగా జరిగే రాష్ట్రస్థాయి చెకుముకి సైన్సు సంబరాలు టాలెంట్ టెస్టులో పాల్గొననున్నారు.అద్భుతమైన ప్రతిభ చూపి మంథని బాలికల ఉన్నత పాఠశాల ఖ్యాతిని మరింతగా పెంచిన విద్యార్థి బృందానికి గైడ్ టీచర్ శంకరయ్య,శ్రీకాంత్,పద్మకు ప్రధానోపాధ్యాయులు సుమలత,పాఠశాల ఉపాధ్యాయ బృందం,తోటి విద్యార్థులు అభినందనలు తెలిపారు..

## మంథని సామాజిక వైద్యశాలలో పేషెంట్లకు నిత్యవసర వస్తువులు పంపిణీ



**ంఅక్షర వేదం/మంథని,నవంబర్29:**
మంథని పట్టణంలోని ప్రభుత్వ సామాజిక వైద్యశాల లో దీక్ష దివస్ ను పురస్కరించుకొని శనివారం రోజున బిఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ పేషెంట్లకు పాలు,పండ్లు,బ్రెడ్ పంపిణీ చేశారు.బీఆర్ఎస్ పార్టీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ ఆరేపల్లి కుమార్,బీఆర్ఎస్ నాయకులు పుప్పాల తిరుపతి,పిల్లి సత్తయ్య లు కలిసి తమ స్వంత ఖర్చులతో రోగులకు పాలు,పండ్లు బ్రెడ్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు..

## బదిలీ పై వెళ్తున్న ఏరియా ఇంజినీర్ కు ఆత్మీయ సన్మానం



**అక్షర వేదం, సెప్టెంబర్ 29 రామగిరి**

రామగుండం-3 ఏరియా లోని ఏరియా ఇంజినీర్ గా విధులు నిర్వహిస్తూ, కార్పోరేట్ ఇ అండ్ ఎం డైరెక్టర్ కార్యాలయానికి ఎస్వోటు డైరెక్టర్ గా బదిలీపై వెళ్తున్న వై.వి. శేఖర బాబు ను రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు, వివిధ విభాగాల అధిపతులు శనివారం జిఎం కార్యాలయంలో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు, అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏరియాలో విధేయతతో, అంకిత భావంతో వారు అందించిన సేవలు ప్రశంసనీయమన్నారు. కార్యక్రమంలో ఇంచార్జ్ ఎస్వోటుజియం బి.వి. సత్య నారాయణ, ప్రాజెక్ట్ ఆఫీసర్ జె.రాజశేఖర్, విభాగాధిపతులు కాశీ విశ్వేశ్వర రావు, రాజేంద్ర కుమార్, మురళికృష్ణ, రాజా రెడ్డి, సి జె సురేఖ, సుదర్శనం, ఐలయ్య, తదితరులు పాల్గొన్నారు.

## శీతాకాలపు వినోద కార్యక్రమం




**అక్షర వేదం:నవంబర్ 29,రామగిరి**

స్థానిక శ్రీవాణి పాఠశాలలో శీతాకాలం కారణంగా వింటర్ గాల అనే కార్యక్రమాన్ని జరుపుకోవడం జరిగినది.ఇందులో భాగంగా పాఠశాల కరస్పాండెంట్ గూళ్ళు లక్ష్మణ్ కుమార్ మరియు పిన్సిపాల్ గూళ్ళు మానస మాట్లాడుతూ చలికాలంలో ఎటువంటి దుస్తులు ధరించాలి,ఎటువంటి ఆహార నియమాలు పాటించాలి అనే విషయాలను పిల్లలందరికి వెల్లడించారు.ఈ కార్యక్రమంలో భాగంగా శీతాకాలంలో మంచు ప్రదేశాలలో ప్రకృతి ఏవిధంగా ఉంటుందో అలా అలంకరించండం జరిగినది.దీని కోసం షో మాన్, ఇగ్లూ స్లో ఫ్లెక్స్,చేసారు.మంచును తలపించేలా అలంకరణ చేయడం వలన చిన్నారులందరు ఉత్సాహంగా ఆడుకున్నారు.చలి మంట థీమ్ ను తయారు చేయడం వలన చిన్నారులు చలి కాచుకున్న అనుభూతిని పొందారు.ఈ కార్యక్రమం వలన పాఠశాల ఆవరణం చిన్నారుల స్వచ్ఛమైన నవ్వులతో కేరింతలలో ఆహ్లాద - కరంగా నెలకొంది.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ గూళ్ళ, లక్ష్మణ్ కుమార్. ప్రిన్సిపాల్ గుళ్ళమానస మరియు ఉపాధాయిని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొని విజయవంతం చేసారు.

## విధుల్లో అలసత్వం వద్దు.. బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలి: పెద్దపల్లి డిసిపి

**- ఏసీపీ రామగుండం, అంతర్గాం పోలీస్ స్టేషన్ లు సందర్శించిన పెద్దపల్లి డీసీపీ**



**అక్షరవేదం/గోదావరిఖని: నవంబర్ 29**



రామగుండం పోలీస్ కమీషనరేట్ పెద్దపల్లి జోన్ డీసీపీ బి. రామ్ రెడ్డి ఏసీపీ రామగుండం, అంతర్గాం పోలీస్ స్టేషన్ లను శనివారం తొలి సారిగా సందర్శించారు. ఈ సందర్భంగా గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్ రామగుండం ఇన్స్ స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, ఎస్ఐ లు డీసీపీ కి పుష్పగుచ్చాలను అందజేసి స్వాగతం పలికారు. అనంతరం డీసీపీ స్టేషన్ పరిసరాలను పరిశీలించి స్టేషన్ ల పరిధిలో లోని గ్రామాలు, ఎలాంటి ఫిర్యాదులు అధికంగా నమోదవుతాయి. నేరాల నేరాల నియంత్రణకై తీసుకుంటున్న చర్యలు, రౌడీ షీటర్లు, అనుమానిత వ్యక్తుల వివరాలతో పాటు స్టేషన్ అధికారులు, సిబ్బంది నిర్వహిస్తున్న విధులపై డీసీపీ అధికారులను అడిగి తెలుసుకోవడంతో పాటు తదితర అంశాలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ... బాధితులకు పారదర్శకంగా న్యాయం అందించాలని, నీతి, నిజాయితీగా విధులు నిర్వహిస్తూ ప్రజలకు పోలీస్ పై నమ్మకం, భరోసా పెరిగేలా పనిచేయాలని, ఫిర్యాదులపై సత్వర స్పందన ఉండాలని సూచించారు.

# ప్రజల మనిషి ఏగొలపు మల్లన్న కు జోహార్లు

**-రాణాపూర్ గ్రామంలో సంస్మరణ సభ**
**-మారేడు మిల్లి బూటకపు ఎన్ కౌంటర్ పై న్యాయ విచారణ జరిపించాలి**
**-ఆదివాసులు జీవించే హక్కును కల్పించాలి.**
**-సభకు తరలివచ్చిన ప్రజలు, ప్రజా సంఘాల నాయకులు**



**అక్షర వేదం/పెద్దపల్లి జిల్లా ప్రతినిధి :**

-ములుగు జిల్లా ఏటూరునాగారం చెల్పక కొలకమ్మ వాగు వద్ద ఆపరేషన్ కగార్ లో భాగంగా బూటకపు ఎన్ కౌంటర్ లో అమరుడై ఏడాది గడిచిన సందర్భంలో ఏగొలపు మల్లయ్య ఏ మధు, కమలాకర్ సంస్మరణ సభ స్వగ్రామం రాణాపూర్ లో ఈరోజు జరిగింది. ఈ సభ కు మల్లన్నఏమధు సహచరి మీనా అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా పౌరహక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్, విప్లవ రచయితల సంఘం రాష్ట్ర కార్యదర్శి పాణి, బంధుమిత్రుల సంఘం రాష్ట్ర కార్యదర్శి పద్మ కుమారి, సికాస నాయకులు హుస్సేన్ లు మాట్లాడుతూ వేలాది అటవీ, ఖనిజా సంపదను కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టడానికి ప్రభుత్వాలు ప్రయత్నిస్తున్నాయని అన్నారు. విప్లవం చనిపోదని అది బూడిద నుండి ఉద్భ భవిస్తుందని, చెల్పాక లో జరిగిన ఎన్ కౌంటర్ లో భోజనం తీసుకుపోయే వ్యక్తి ని పోలీసులు లోబర్చుకొని అన్నం లో విషం పెట్టి కాల్చి చంపివేశారని ఆరోపించారు. చల్పాక ఎన్ కౌంటర్ ద్వారా దేశం లో ప్రజాస్వామ్యం లేదని నిర్ధారణ అయ్యిందన్నారు. అసమానతలు, ఆకలి చావులు, నిరుద్యోగం, కుల వివక్ష రూపుమాపడంలో, ప్రజలకు మౌలిక వసతులు కల్పించడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని అన్నారు. సమస్యలపై గోంతేత్తి మాట్లాడితే నల్ల చట్టాలతో జైల్లాలో నిర్భందించడం దారుణమన్నారు. సరిహద్దులో ఉండాల్సిన 7 లక్షల మంది సైన్యం ఈరోజు ఆదివాసీ ప్రాంతాల్లో మొహరించరన్నారు. మంత్రులు, ఎమ్మెల్యే అక్రమంగా వేలకోట్లు రూపాయలు కూడబెట్టుకున్నారని వారిని ఏమి చేయని ప్రభుత్వాలు కానీ ప్రజల కోసం పనిచేస్తున్న నిజమైన విప్లవకారులను బూటకపు ఎన్ కౌంటర్ ల పేరుతో చంపుతున్నారని ఆరోపించారు. ఒకే మతం, ఒకే భాష, ఒకే ఎన్నిక పేరుతొ వికసిత్ భారత్ పేరుతొ దేశ ప్రజలను విభజించే కుట్రకు బీజేపీ ప్రయత్నిస్తుందన్నారు. మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, చట్టిస్ ఘడ్, జార?ండ్ నుండి పశ్చిమ బెంగాల్ వరుకు విస్తరించి ఉన్న దండకారణ్యంలో లక్షల కోట్ల విలువైన బ్యాక్సైట్, మాంగనీస్, కోల్ ఖనిజా సంపదను జిందాల్, ఆధాని,అంబాని, మిట్టల్, ఎస్సర్, లాయడ్స్ టాటా,వేదాంత తదితర కార్పొరేట్ కంపెనీ లకు కట్టబెట్టి కోట్ల రూపాయలు దండుకోవడానికి కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రయత్నిస్తుందని అన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం ఆదివాసీలను హననం చేసే ఆపరేషన్ కగార్ ను నిలిపివేయాలని, దండకారణ్యంలో సైనిక క్యాంపులను ఎత్తివేయాలని, గ్రామ సభ తీర్మాణాల ప్రకారం అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని,అటవీ హక్కు చట్టాలను,రాజ్యాంగంలోని 5,6 షెడ్యూల్ లను అమలుపరుచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.దేశ వ్యాప్తంగా ఏటూరునాగారం - చెల్పక ఎన్ కౌంటర్ మొదలు 2024 నుండి నిన్నటి మారేడు మిల్లి ఎన్ కౌంటర్ వరకు జరిగిన అన్ని ఎన్ కౌంటర్ ల పై సిట్టింగ్ జడ్జ్ చే న్యాయ విచారణ జరిపించి నిజాలను ప్రజల ముందు ఉంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మల్లన్న సహచరి మీనా, అన్నలు ఏగొలపు రాజన్న, లక్షమయ్య, శ్రీనివాస్, చెల్లెలు స్వరూప, కనుక లక్ష్మి రాజకీయ ఖైదీల విడుదల కమిటీ రాష్ట్ర నాయకురాలు సావిత్రి సామాజిక ఉద్యమ నాయకులు ఎరుకల రాజన్నపౌరహక్కుల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మాధన కుమారస్వామి, పౌర హక్కుల సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు బొంకూరి లక్ష్మణ్,నారా వినోద్,పుల్ల సుచరిత,బండారి రాజలింగు, బండి శంకర్, శ్రీపతి రాజగోపాల్, అయిందాల సారయ్య విరసం ఉమ్మడి జిల్లా కన్వీనర్ బాలసాని రాజయ్య రైతు సంఘం రాష్ట్ర నాయకులు ముడిమడుగుల మల్లన్న,డిఎల్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మార్వడి సుదర్శన్ తెలంగాణ ప్రజా ఫ్రంట్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గుమ్మడి కొమురయ్య, ప్రధాన కార్యదర్శి పులిపాక రవీందర్, ఉపాధ్యక్షులు గాండ్ల మల్లేశం, రాజు, సుధాకర్ యదాద్రి-భువనగిరి జిల్లా టీపీఎఫ్ నాయకులు యాదయ్య,కరీంనగర్ జిల్లా TPF అధ్యక్ష, కార్యదర్శులు అరెల్లి మల్లా గౌడ్, అయిందాల అంజన్న టీపీఎఫ్ భూపాలపల్లి జిల్లా కార్యదర్శి పార్వతి అమరుల బందు మిత్రుల సంఘం రాష్ట్ర నాయకులు శాంతక్క, భారతక్క,కవిత, ఉషక్క, మా భూమి సంధ్యక్క, అమరుడు, మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యులు ఖాతా రామచంద్ర రెడ్డి సహచరి మాలతి,దళిత లిబరేషన్ ఫ్రంట్ పెద్దపల్లి జిల్లా కన్వీనర్ రామిళ్ల బాపు, ఆదివాసీ నాయకులు అజయ్ టి జి బి కే ఎస్ నాయకులు మిర్యాల రాజిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి జిల్లా నాయకులు సూర సమ్మయ్య, తెలంగాణ రాజ్యాధికార పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కాసిపేట ఉదయ్. ఎమ్మార్పీఎస్ నాయకులు కొండ్ర శంకర్, మాజీ ఉప సర్పంచ్ బాలగోని కుమార్, మాజీ సర్పంచ్ ఆవిడేపు శ్రీనివాస్,కాదాసి తిరుపతి,పెండ్లి మల్లన్న, భయ్యపు ప్రభాకర్ రెడ్డి, పడాల రమేష్ మోకు దెబ్బ నాయకులు,నంది నరేష్,దుర్సెటి సాయిలు, అమరగోని సతీష్,మేడగొని రాజయ్య ఏగొలపు శివ, వీరగోని రవి వివిధ ప్రజా సంఘాల నాయకులు,రాణాపూర్ గ్రామ ప్రజలు, అభిమానులు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని నివాళులు అర్పించారు. సభలో ఏట రవి బృందం కళాకారుల పాటలతో అలరించారు

# వరంగా వచ్చింది కాదు తెలంగాణ మృత్యువుతో పోరాడి తెచ్చిన తెలంగాణ





**-మాజీ మంత్రి మేడ్చల్ శాసనసభ్యులు చామకూర మల్లారెడ్డి పిర్జాదిగూడ మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి.**
**-ఫిర్జాదిగూడలో ఘనంగా దీక్ష దివస్**
**-కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం.**
**-తెలంగాణ ఉద్యమాన్ని మలుపుతిప్పిన చారిత్రక రోజు**

**అక్షర వేదం/మేడ్చల్ మల్కాజిగిరి/మేడిపల్లి: పీర్జాదిగూడ,నవంబర్ 29,**

ఫిర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి ప్రధాన కార్యదర్శి ఎడవల్లి రఘు వర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన దీక్షా దివస్ కార్యక్రమంలో మాజీ మంత్రి, మేడ్చల్ శాసనసభ్యులు చామకూర మల్లారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమరవీరుల స్తూపానికి, తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలవేసి నివాళు లు అర్పించారు. అనంతరం మాజీ సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడం కోసం కేసీఆర్ ఇదే రోజు 2009 నవంబర్ 29న తెలంగాణ రాష్ట్రాన్ని సాధించాలని ఆమరణ నిరాహార దీక్షకు పూనుకొని తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా నీళ్లు, నిధులు, నియామకాల కోసం తెలంగాణ ప్రాంతం అభివృద్ధి కోసం ఆంధ్ర వలస వాదులపై అప్పటి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై విరామం ఎరగని పోరాటం చేసి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన మహా నాయకుడు కెసిఆర్. సిద్ధించిన తెలంగాణ రాష్ట్రంలో నీళ్లు నిధులు నియామకాలు అనేక సంక్షేమ పథకాలను ప్రజలకు అందించి రాష్ట్రంలోని గోదావరి నదీ ప్రవాహాన్ని ఒడిసిపట్టి కాలేశ్వరం లాంటి పెద్ద ప్రాజెక్టులు నిర్మించి బీడు భూములను సైతం పచ్చని మాగానిగా మార్చిన ఘనత కేసిఆర్ కే దక్కిందని, మిషన్ కాకతీయ ద్వారా చెరువులను నింపి నీటిని పంటలకు అందించి సస్యశ్యామల చేసిన అపర భగీరధుడుగా చరిత్రలో నిలిచిపోయారని, గడిచిన 10 సంవత్సరాల బిఆర్ఎస్ ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలకు అభివృద్ధి సంక్షేమ పథకాలు అందించి రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రగామిగా నిలిపారని మల్లారెడ్డి అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక అన్ని సంక్షేమ పథకాలు అమలు చేయడం లేదని, మళ్లీ బిఆర్ఎస్ ప్రభుత్వం వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ కోసం కెసిఆర్ స్ఫూర్తితో పిజ్జాదిగూడలో అనేకమంది ఉద్యమంలో పాల్గొని లాటిచార్జీలకు, కేసులకు భయపడకుండా ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమ కారులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ఎడవల్లి రఘు వర్ధన్ రెడ్డి, మాజీ కార్పోరేటర్లు దొంతిరి హరిశంకర్ రెడ్డి, కొల్తూరు మహేష్, లేతకుల మాధవి, రఘుపతి రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ ఏనుగు మనోరంజన్ రెడ్డి, మహిళా అధ్యక్షురాలు నిర్మల, యూత్ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, మైనార్టీ అధ్యక్షులు జిలాని పాషా, జావిద్ ఖాన్, శంకర్ గౌడ్, కుర్రముల శ్రీరాములు గౌడ్, మల్లం వెంకటేష్ గౌడ్, కూరెళ్ళ ఉపేందర్, లగ్గాని సోమేశ్ గౌడ్, కిరణ్ గౌడ్, మాజీ ప్రజా ప్రతినిధులు, బిఆర్ఎస్ కార్యకర్తలు, యువతి, యువకులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# చట్టాలపై ప్రజల్లో చైతన్యం రావాలి: సిఐ






### వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీస్ కళాబృందంతో అవగాహన కల్పిస్తున్నాం: సిఐ ఇంద్రసేనారెడ్డి

**అక్షరవేదం/గోదావరిఖని: నవంబర్29**
ప్రజల్లో పోలీస్ పై నమ్మకం, భరోసా వారి భద్రత , సైబర్ నేరాలు, డ్రగ్స్, ట్రాఫిక్ రూల్స్, రోడ్డు ప్రమాదాలపై అవగాహన పెంపు కోసం పోలీస్ శాఖ చేపట్టిన కార్యక్రమాలలో భాగంగా పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా, పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి, గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్ ల ఆదేశాల మేరకు పోలీస్ కళాబృందం ఆధ్వర్యంలో శనివారం గోదావరిఖని వన్ పోలీస్ స్టేషన్ పరిధి విఠల్ నగర్ లో ఇన్స్పెక్టర్ ఇంద్రసేనా రెడ్డి అవగాహన కార్యక్రమం కల్పించారు. కళాబృందం సభ్యులు రోడ్డు భద్రత, ట్రాఫిక్ రూల్స్, రోడ్డు ప్రమాదాలు, మైనర్ డ్రైవింగ్, గంజాయి, చెడు వ్యసనాలు, సైబర్ మోసాలు, డయల్ -100, మహిళా పై జరుగు నేరాలు, షీ టీమ్స్, పిల్లలు తల్లితండ్రులను వృద్ధాప్యం లో మంచిగా చూసుకోవాలని, వివిధ అంశాలను పాటలు, నాటక రూపంలో ప్రజలకు అర్థమయ్యేలా వివరించారు. అత్యవసర పరిస్థితుల్లో డయల్-100 సేవ ఎలా స్పందిస్తుందో, బ్లూ కోల్ట్స్ సిబ్బంది ఎంత వేగంగా పోలీస్ వారు స్పందిస్తారో తెలియజేశారు. సైబర్ నేరాల విషయంలో తాజాగా జరుగుతున్న మోసాల పద్ధతుల్ని వివరిస్తూ, బ్యాంకుల పేరుతో వచ్చే నకిలీ కాల్స్, లింకులు, ఓటీపీ మోసాల గురించి స్పష్టమైన హెచ్చరికలు జారీ చేశారు. మోసాలకు గురైతే వెంటనే 1930 నంబరుకు సంప్రదించాలని ప్రజలకు సూచించారు. యువతలో డ్రగ్స్ వ్యసనం పెరుగుతున్న నేపథ్యంలో, డ్రగ్స్ వాడకం వల్ల మనసు, ఆరోగ్యం, భవిష్యత్తుపై పడే తీవ్ర దుష్ప్రభావాలను నాటికలు, సందేశాల ద్వారా తెలియజేశారు. గ్రామంలో ఎక్కడైనా డ్రగ్స్ సరఫరా జరుగుతున్నట్లు తెలిసినా వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సీఐ ఇంద్రసేనా రెడ్డి తెలిపారు. భద్రతా వ్యవస్థను బలపరచడానికి, నేరా నియంత్రణ, స్వీయ రక్షణ కు సీసీ కెమెరాల ప్రాధాన్యాన్ని ప్రత్యేకంగా వివరించారు. కాలనీలు, గ్రామాలు తమ స్వీయ భద్రత కోసం కూడా కెమెరాల ఏర్పాటు తప్పనిసరి అవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఐ అనూష, స్టేషన్ సిబ్బంది, క్రైమ్ పార్టీ సిబ్బంది, బ్లూ కోల్ట్స్ సిబ్బంది, కళాబృందం సభ్యులు, కాలనీ పెద్దలు, ప్రజలు యువకులు, మహిళలు పాల్గొన్నారు.

# విశ్వ సాహితీ కళావేదిక నిర్వహించిన కవిత పోటీలో టాప్ బి20 లో రఘు నారాయణ కవిత ఎంపిక

**అక్షర వేదం /మహబూబాబాద్ జిల్లా, తొర్రూరు రెవెన్యూ డివిజన్:- నవంబర్ 29.**
విశ్వసాహితీ కళావేదిక (జాతీయ సాహిత్య, సాంస్కృతిక, సేవా సంస్థ ఆధ్వర్యంలో ఈనెల 14న బాలల దినోత్సవం సందర్భంగా బాల్యమా! నీవెక్కడ? అన్న అంశంపై పోటీ నిర్వహించగా టాప్ బి20 లో మహబూబాబాద్ జిల్లా తొర్రూరు రెవెన్యూ డివిజన్ కేంద్రానికి చెందిన కవి పరాంకుశం రఘు నారాయణ కవిత ఎంపికైంది. అంతర్జాలం వేదికగా ఆయనకు సంస్థ చైర్ పర్సన్ కొల్లి రమావతి తో పాటు సభ్యులు అంజని, అంజు, కస్తూరిబాయి,సూర్యారావు తదితరులు రఘు నారాయణ కు అభినందనలు తెలిపారు.




# మంథని ప్రాంత వాసికి విదేశీ గడ్డపై సత్కారం



**అక్షర వేదం/మంథని,నవంబర్29:**
మంథని ప్రాంత వాసి ప్రముఖ క్రికెట్ కామెంటేటర్,క్రీడా విశ్లేషకులు సుధీర్ మహావాదిని దుబాయ్ లోని బిట్స్ పిలానీ విశ్వవిద్యాలయంలో ప్రముఖ మాజీ క్రికెటర్ లిటిల్ మాస్టర్ సునీల్ గవాస్కర్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సునీల్ గవాస్కర్ మాట్లాడుతూ ఎంతో కాలంగా సుధీర్ మహావాది సుధీర్,విజయ్ లతో కలిసి క్రికెట్ కామెంట్రీ చెప్పడం జరిగిందని ఆయన గుర్తు చేశారు. క్రికెట్ వ్యాఖ్యానంలో సుధీర్, విజయ్ లు మంచి పేరు తెచ్చుకున్నారని ఆయన వారిని కొనియారు. బిట్స్ పిలానీ దుబాయ్ స్పోర్ట్స్ ఈవెంట్స్ లో ముఖ్య అతిధి గా లిటిల్ మాస్టర్ సునీల్ గవాస్కర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంథని వాసి సుధీర్ మహావాది క్రికెట్ కామెంట్డర్ కం ఆంకర్ గా వ్యవహరించారు. ఈ సందర్భంలో సుధీర్ మహావాది ని లెజెండరీ క్రికెటర్ లిటిల్ మాస్టర్ సునీల్ గవాస్కర్ అభినందిస్తూ సన్మానం చేశారు. ప్రతి సంవత్సరం జరిగే ఈ ఈవెంట్లో సుధీర్ మహావాది విజయ్ లను ప్రత్యేక ఆహ్వానితులుగా పిలవడం పలువురు విశేషంగా భావిస్తున్నారు..

# ఐబో హార్డ్వేర్ ఎలక్ట్రికల్ షాప్ ప్రారంభోత్సవం






**అక్షర వేదం/మేడ్చల్ మల్కాజ్గిరి/మేడిపల్లి: పిర్జాదిగూడ,నవంబర్ 29** ఐబో 6 వ స్టోర్ పిర్జాదిగూడ మున్సిపల్ పరిధిలో మేడిపల్లి చౌరస్తాలో ఘనంగా ప్రారంభోత్సవం జరిగింది. ఈ ఐబో లో అన్ని గృహ నిర్మాణ అవసరాలకు కస్టమర్లుకు ఇల్లు నిర్మించడానికి అవసరమైన ప్రతి సామాను, ప్రాథమిక పదార్థాల నుండి బల్బులు, ఎలక్ట్రికల్ వైరింగ్, పెయింట్స్ మరియు స్విచ్‌లు వంటి వస్తువుల వరకు, ఒకే చోట లభిస్తుందని ఐబొ మేనేజర్ తెలిపారు. స్టోర్ కంపెనీ సర్టిఫికేషన్ల మద్దతుతో నిజమైన బ్రాండెడ్ ఉత్పత్తులతో మాత్రమే ఇక్కడ దొరుకుతవి. కస్టమర్లు బయట బ్రాండ్ వారీగా ధరలను పోల్చినట్లయితే, అదే ఉత్పత్తులు ప్రామాణికతను కొనసాగిస్తూ ఐబొ వద్ద తక్కువ మొత్తానికి లభిస్తాయని వారు పేర్కొన్నారు కొన్ని బయటి దుకాణాలు ఒకే బ్రాండ్ కోసం రెండు వేర్వేరు నాణ్యత స్థాయిలను చూపించవచ్చని కూడా వారు పేర్కొన్నారు. మరియు సరైన బ్రాండ్ ఉత్పత్తులపై మాత్రమే దృష్టి పెడుతుంది, ఇది కీలక ప్రయోజనంగా ప్రదర్శించబడుతుంది చివరగా, ఏదైనా కస్టమర్ ఉత్పత్తులు లేదా సేవలతో సమస్యను ఎదుర్కొంటే, ఆ సమస్యను పరిష్కరించడానికి ఒక ఐబొ వ్యక్తి ముందుగా వస్తాడని మరియు ఐబొ నుండి మేనేజర్లు లేదా సహచరులు కస్టమర్‌కు నేరుగా మార్గనిర్దేశం చేస్తారని స్టోర్ ఇంచార్జ్ తెలిపారు. కాబట్టి కస్టమర్ బహుళ ప్రదేశాలకు వెళ్లాల్సిన అవసరం లేదు కంపెనీతో నేరుగా వ్యవహరించాల్సిన అవసరం లేదు. ఐ బో ఇక్కడ ఓపెన్ చేసినందుకు కస్టమర్లకు చాలా ఉపయోగకరమని తెలిపారు.

# గ్రామపంచాయతీలు ఏకగ్రీవం ఐక్యతకు నిదర్శనం

### ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు



**వరంగల్,అక్షరవేదం**
వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండల పరిధిలోని చంద్రు తండ సర్పంచ్ అభ్యర్థి భూక్యా నీల రవి,రామోజీ కుమ్మరి గూడెం తండా కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి భూక్యా సుశీల శంకర్ లు గ్రామపంచాయతీలు ఏకగ్రీవంగా కైవసం చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఏకగ్రీవంగా ఎన్నికైన సర్పంచ్ అభ్యర్థులు వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ గ్రామపంచాయతీలు ఏకగ్రీవంగా కావడం అనేది ఐక్యతకు, ప్రజల నమ్మకానికి నిదర్శనం అని అన్నారు. చంద్రు తండ, రామోజీ కుమ్మరి గూడెం తండా గ్రామాల సమగ్ర అభివృద్ధి కోసం నా పూర్తి సహకారం ఎల్లప్పుడూ నా సహకారం ఉంటుందన్నారు. ప్రాథమిక మౌలిక వసతుల అభివృద్ధి, తాగునీరు, రహదారులు, పారిశుధ్యం వంటి పనుల కోసం నా హెచ్డిఎఫ్ నిధుల నుంచి రూ.10 లక్షలు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. అభివృద్ధే లక్ష్యంగా ప్రజాప్రతినిధులు పనిచేయాలని తెలిపారు. అనంతరం సర్పంచ్ అభ్యర్థులు ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలియజేస్తూ, గ్రామ అభివృద్ధి కోసం కలిసికట్టుగా పనిచేస్తామని తెలిపారు.

# సమాచార భవన్ ఎదుట జర్నలిస్టుల ధర్నా





### ❑ విజయవంతం చేయాలని టీడబ్ల్యూజేఎఫ్ పిలుపు

**హైదరాబాద్, నవంబర్ 29అక్షరవేదం:**
దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలని కోరుతూ డిసెంబర్ ఒకటిన "ఛలో సమాచార భవన్" హైదరాబాద్ మాసబ్ ట్యాంక్ లోని రాష్ట్ర సమాచార శాఖ కమీషనరేట్(సమాచారభవన్) ఎదుట జర్నలిస్టుల ధర్నా నిర్వహించనున్నట్లు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) వ్యవస్థాపక అధ్యక్షుడు,రాష్ట్ర కన్వీనింగ్ కమిటీ కన్వీనర్ మామిడి సోమయ్య తెలిపారు. శనివారం ఆయన ఐఎఫ్ డబ్ల్యూజే జాతీయ కార్యదర్శి పులిపలుపుల ఆనందం, ఫెడరేషన్ రాష్ట్ర కన్వీనింగ్ కమిటీ కో-కన్వీనర్లు వల్లాల జగన్, బండి విజయ్ కుమార్, తన్నీరు శ్రీనివాస్ తదితరులతో కలిసి మీడియా సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేండ్లు కావస్తున్నప్పటికీ జర్నలిస్టులకు సంబంధించిన సమస్యలు ఏ ఒక్కటీ పరిష్కారం కాలేదని, కనీసం కొత్త అక్రెడిటేషన్ కార్డులు ఇచ్చే పరిస్థితిలో ప్రభుత్వం లేదని అన్నారు. ఇక జర్నలిస్టులకు ఇస్తామన్న ఇళ్లస్థలాల ఊసే లేదని, ఆరోగ్య భీమా పథకం అటకెక్కిందని, చిన్న మధ్య తరహా పత్రికలు సంక్షోభంలో పడ్డాయని మామిడి సోమయ్య ఆందోళన వ్యక్తం చేశారు. జర్నలిస్టులకు గత ప్రభుత్వమే తీరని అన్యాయం చేసిందంటే...ఈ ప్రభుత్వం కూడా మరింత అన్యాయం చేస్తోందని ధ్వజమెత్తారు. జర్నలిస్టుల సమస్యలను త్వరగా పరిష్కరిస్తామంటూ ముఖ్యమంత్రి, సమాచార శాఖ మంత్రి పలు మార్లు హామీలిటచ్చారే తప్ప ఆచరణలో పెట్టలేదని, చివరికి జర్నలిస్టుల ప్రతినిధిగా ఉన్న మీడియా అకాడమీ ఛైర్మన్ కూడా కమిటీ పేరుతో కాలయాపన చేసి చివరికి చేతులెత్తేసినట్లు తెలుస్తోందని అన్నారు. సుప్రీకోర్టు తీర్పును సాకుగా చూపుతూ జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వడం లేదని, ఇది చాలా అన్యాయమని, మనసుంటే మార్గం ఉంటుందన్న ఆలోచనతో ప్రత్యామ్నాయ జీవో ద్వారా జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల ఇవ్వొచ్చని అన్నారు. జర్నలిస్టుల సమస్యలలో ప్రధానమైన ఇండ్ల స్థలాలు, అక్రెడిటేషన్ కార్డులు, హెల్త్ కార్డులతో పాటు జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్, కార్పొరేట్ స్కూళ్ళలో ఉచిత విద్య, సీనియర్ జర్నలిస్టులకు పెన్షన్, మహిళా జర్నలిస్టులకు ప్రత్యేక సదుపాయాలు, చనిపోయిన జర్నలిస్టు కుటుంబానికి ప్రభుత్వం ఇస్తున్న లక్ష రూపాయల సహాయాన్ని రూ.10 లక్షలకు పెంచడం తదితర డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరారు. ఈ డిమాండ్ల సాధనకై డిసెంబర్ ఒకటిన తలపెట్టిన "ఛలో సమాచారభవన్" కార్యక్రమంలో జర్నలిస్టులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవతం చేయాలని మామిడి సోమయ్య పిలుపునిచ్చారు.

# ప్రభాస్ సినిమాపై ఆశలు పెట్టుకున్న నిధి



కమర్షియల్ సినిమాలంటే హీరోయిన్లకు నాలుగు సీన్లు.. నాలుగు పాటలుంటాయనుకుంటే పొరపాటే. ఇప్పుడొస్తున్న కమర్షియల్ మూవీస్ అంతకు మించి ఉంటున్నాయి అందుకు లేటెస్ట్ ఎగ్జాంపుల్ నేను రాజాసాబ్‌లో చేసిన రోలే అంటున్నారు మాళవిక. ఈ మూవీ రిలీజ్ కోసం ఆమెతో పాటు నిధి అగర్వాల్ కూడా వెయిటింగ్‌లో ఉన్నారు. సిల్వర్ స్క్రీన్ మీద హిట్ అనే పదం విని చాలా ఏళ్లే అయింది నిధి అగర్వాల్‌కి. రీసెంట్‌గా వచ్చిన హరిహరవీరమల్లులో పంచమి కేరక్టర్ కలిసొస్తుందనే అనుకున్నారు నిధి. అందులో ఇంటర్వెల్‌లో సడన్ షేడ్ కూడా ప్లస్ అవుతుందనుకున్నారు. కానీ అనుకున్నదొకటి అయ్యిందొకటి. అందుకే ఇప్పుడు రాజాసాబ్ మీద ఆశలు పెంచుకుంటున్నారు. 2026 జనవరి స్టార్టింగ్‌లోనే పాజిటివ్ వైబ్ స్టార్ట్ కావాలని భగవంతుడిని కోరుకుంటున్నా అంటున్నారు నిధి. ఈ సినిమా గురించి మాళవిక రీసెంట్‌గా చాలా బజ్ క్రియేట్ చేశారు. కమర్షియల్ సినిమాల్లో ఆఫర్స్ అంటే నాలుగు సీన్లు, నాలుగు పాటలుంటాయని అనుకున్నారట మాళవిక. కానీ ది రాజాసాబ్‌లో తన రోల్ విన్నాక టాలీవుడ్ ఎంట్రీకి పర్ఫెక్ట్ సినిమా ఇదేననిపించిందట. మా డార్లింగ్ సినిమా మీద మీరు పెట్టుకున్న హోప్స్ తప్పక నెరవేరాలండీ అంటూ మాళవికను విష్ చేస్తున్నారు రెబల్ ఫ్యాన్స్.




# ధనుష్ కొత్త సినిమాకు పాజిటివ్ టాక్..

## మొదటిరోజే రూ.16 కోట్ల కలెక్షన్స్

కోలీవుడ్ స్టార్ ధనుష్, బాలీవుడ్ హీరోయిన్ కృతి సనన్ జంటగా నటించిన రొమాంటిక్ డ్రామా 'తేరే ఇష్క్ మే' సినిమా బాక్సాఫీస్ వద్ద అద్భుతమైన ఓపెనింగ్స్ సాధించింది. శుక్రవారం ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం హిందీతో పాటు తమిళంలో పాజిటివ్ టాక్ సాధించడంతో పాటు మొదటిరోజే దాదాపు రూ.16 కోట్ల వసూళ్లను రాబట్టింది. దీంతో ధనుష్ బాలీవుడ్ కెరీర్‌లోనే ఇది అతిపెద్ద ఓపెనింగ్ కావడం విశేషం. మరోవైపు ఈ ఏడాది విడుదలైన చిత్రాలలో సైయారా తర్వాత రెండో అతిపెద్ద ఓపెనింగ్‌ను నమోదు చేసిన చిత్రంగా 'తేరే ఇష్క్ మే' రికార్డు నెలకొల్పింది. ఈ సినిమాకు ఆనంద్ ఎల్ రాయ్ దర్శకత్వం వహించగా.. ఏఆర్ రెహమాన్ సంగీతం అందించారు. ఆనంద్ ఎల్ రాయ్, ధనుష్ కాంబినేషన్‌లో 'రాంఝణా' , 'అత్రంగి రే' తర్వాత మూడో చిత్రంగా ఈ సినిమా తెరకెక్కింది.

# టాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారిన భాగ్యశ్రీ బొర్సే ..

## సినిమాల కంటే పెళ్లి రూమర్లే ఎక్కువ!

టాలీవుడ్ యంగ్ అండ్ టాలెంటెడ్ హీరోయిన్ భాగ్యశ్రీ బొర్సే ప్రస్తుతం సోషల్ మీడియాలో చర్చనీయాంశం అవుతోంది. ఇప్పటివరకు నాలుగు సినిమాలు చేసిన ఆమెకీ అన్ని ఫ్లాప్స్ వచ్చినప్పటికీ క్రేజ్ మాత్రం ఆకాశాన్నంటుతోంది. అందం, స్టైల్, యాక్టింగ్‌తో ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న భాగ్యశ్రీ తాజాగా తన కెరీర్‌లో తొలి విజయాన్ని అందుకుని మళ్లీ స్పాట్‌లైట్‌లోకి వచ్చారు. మోడల్‌గా కెరీర్ ప్రారంభించిన భాగ్యశ్రీ మొదట బాలీవుడ్‌లో అడుగుపెట్టారు.తెలుగు ప్రేక్షకులకు ఆమెను పరిచయం చేసిన చిత్రం మిస్టర్ బచ్చన్. తొలి మూవీనే ఫ్లాప్ అయినా, ఆమె లుక్స్‌కు మంచి ఫాలోయింగ్ ఏర్పడింది.తర్వాత వచ్చిన కింగ్‌డమ్ కూడా నిరాశపరిచింది. తర్వాత దుల్కర్ సల్మాన్ హీరోగా వచ్చిన కాంతలో నటించిన ఆమె, లుక్స్‌కు మంచి ప్రశంసలు అందుకున్నా ఆ సినిమా కూడా బాక్సాఫీస్ వద్ద నిలదొక్కుకోలేదు. అయితే మొదటి నుండి బాగానే కష్టపడిన సక్సెస్ రాలేదు. ఎట్టకేలకి ఇప్పుడు భాగ్యశ్రీకి మొదటి సక్సెస్ దక్కింది. రామ్ పోతినేని హీరోగా వచ్చిన ఆంధ్రా కింగ్లో ఆమె మహాలక్ష్మి పాత్రలో నటించి ప్రేక్షకులను మెప్పించింది. రెట్రో లుక్‌లో అచ్చం తెలుగమ్మాయిలా కనిపించిన భాగ్యశ్రీపై ప్రశంసలు వెల్లువెత్తాయి. కాగా, రామ్‌తో ఆమె కెమిస్ట్రీ కూడా సినిమాకి పాజిటివ్‌గా మారింది.ఇదిలా ఉండగా, సోషల్ మీడియాలో భాగ్యశ్రీ పెళ్లి గురించి అకస్మాత్తుగా చర్చ మొదలైంది. రామ్‌తో ఆమె రిలేషన్‌లో ఉన్నారన్న రూమర్స్ కొంతకాలంగా నెట్టింట చక్కర్లు కొడుతున్నాయి.ఈ క్రమంలో ఆంధ్రా కింగ్ ప్రమోషన్స్‌లో రామ్, భాగ్యశ్రీ స్పందించారు. మేము కేవలం మంచి స్నేహితులు మాత్రమే అని స్పష్టంగా చెప్పినా రూమర్లు మాత్రం ఆగలేదు. అయితే కొందరు నెటిజన్స్ "ఇప్పుడే పెళ్లి ఎందుకు?" అంటూ కామెంట్స్ చేస్తున్నారు. ఇప్పుడే కెరీర్ సెట్ అవుతున్న సమయంలో పెళ్లి చేస్తే ఇబ్బందులు రావచ్చు అని అంటున్నారు. అనవసర చర్చలు ఆపండి అని సోషల్ మీడియాలో కామెంట్స్ పెడుతున్నారు. మొత్తం మీద అనేక రూమర్స్ నడుమ భాగ్యశ్రీ బొర్సే ప్రస్తుతం కెరీర్‌పై ఫోకస్ చేస్తున్నట్లు తెలుస్తోంది. ఆమె పెళ్లి గురించి వస్తున్న చర్చలు, రూమర్లు వాస్తవానికి దూరంగా ఉన్నాయని సినీ వర్గాలు పేర్కొంటున్నాయి.





# ప్రభాస్ 'స్పిరిట్'లో కాజోల్ దేవగణ్.?

పాన్-ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా, దర్శకుడు సందీప్ రెడ్డి వంగా తెరకెక్కిస్తున్న హై-వోల్టేజ్ యాక్షన్ డ్రామా 'స్పిరిట్'. ఈ చిత్రం మెగాస్టార్ చిరంజీవి చేతుల మీదుగా ఇటీవల పూజా కార్యక్రమాలు పూర్తి చేసుకున్న విషయం తెలిసిందే. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ జరుపుకుటుండగా.. ఈ ప్రాజెక్ట్ గురించి ఇండస్ట్రీలో ఒక ఆసక్తికరమైన వార్త ప్రస్తుతం జోరుగా వినిపిస్తోంది. ఈ ప్రతిష్టాత్మక చిత్రంలో బాలీవుడ్ సీనియర్ స్టార్ హీరోయిన్ కాజోల్ దేవగణ్ కీలక పాత్ర పోషించనున్నట్లు తెలుస్తుంది. 'స్పిరిట్' చిత్రంలో మొదట హీరోయిన్ పాత్ర కోసం బాలీవుడ్ నటి కరీనా కపూర్ పేరు వినిపించినప్పటికీ, ఆమె ఆ రూమర్‌లను ఖండించారు. ఇప్పటికే ఈ చిత్రంలో హీరోయిన్‌గా త్రిప్తి దిమ్రీ ఎంపికయ్యారు. తాజాగా అందిన సమాచారం ప్రకారం, 'స్పిరిట్'లో ఒక శక్తివంతమైన పాత్ర కోసం దర్శకుడు సందీప్ రెడ్డి వంగా బాలీవుడ్ నటి కాజోల్‌ను సంప్రదించినట్లు తెలుస్తోంది. కాజోల్‌కి కూడా స్క్రిప్ట్ బాగా నచ్చిందని ఆమె ఈ ప్రాజెక్ట్‌లో భాగమవడానికి పాజిటివ్‌గా స్పందించినట్లు ఇండస్ట్రీ వర్గాలు చెబుతున్నాయి.ఈ వార్త నిజమైతే, 'స్పిరిట్' కాజోల్‌కు మొదటి తెలుగు సినిమా కానుంది. ఆమె ఇంతకుముందు కొన్ని తమిళ చిత్రాలలో నటించినప్పటికీ, తెలుగులో ఇప్పటివరకు నటించలేదు. కాజోల్ లాంటి నటి 'స్పిరిట్' టీంలో చేరితే, ఈ పాన్-ఇండియా ప్రాజెక్ట్‌కు మరింత బలం, క్రేజ్ వస్తుందని సినీ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ప్రస్తుతం ఈ వార్తపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది.

# ఆ సంఘటన కలచివేసింది



హీరోయిన్‌గా ఎదిగే క్రమంలో ఎన్నో అవమానాలను, అవహేళనలను ఎదుర్కొన్నారట నటి మృణాల్ ఠాకూర్. ఇవన్నీ తనను మానసికంగా బలవంతురాలిని చేశాయంటున్నారామె. ఇటీవలే మృణాల్ లగ్జరీ మెర్సిడెస్ బెంజ్ కారును కొన్నారు. ఈ సందర్భంగా ఆనందం వెలిబుచ్చుతూనే తన జీవితంలో ఎదురైన మరిచిపోలేని అవమానాన్ని కూడా గుర్తు చేసుకుందీ భామ. 'నేను చాలా పేద కుటుంబంలో పుట్టాను. నన్ను పెంచేందుకు అమ్మ చాలా కష్టపడింది. ఇంట్లో డబ్బులు ఉండేవి కావు. అలాంటి రోజుల్లో బంధువులే మమ్మల్ని చిన్నచూపు చూసేవారు.మా అమ్మను కారు కూడా ఎక్కనిచ్చేవారు కాదు. కారెక్కే అర్హతే మా అమ్మకు లేదన్నట్టు అవమానించారు. ఓ సందర్భంలో మా అమ్మను ఒంటరిగా వదిలేసి కారులో వెళ్లిపోయారట. ఆ సంఘటన నన్ను కలచివేసింది. అప్పడే డబ్బు సంపాదించాలి. ఖరీదైన కారులో అమ్మను తిప్పాలని డిసైడ్ అయ్యాను. ఆ కల నేటికి తీరింది. మా బంధువుల్లో ఎవరికీ లేని బెంజ్‌కారును కొన్నాను' అని చెప్పుకొచ్చారు మృణాల్ ఠాకూర్. ప్రస్తుతం ఈ భామ అల్లు అర్జున్-అట్లీ చిత్రంలో నటిస్తున్నది.